కూరగాయల మార్కెట్ అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే బేబీ నాయన

విశాలాంధ్ర-రామభద్రపురం: మండల కేంద్రంలో ఉన్న కూరగాయల మార్కెట్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని స్థానిక శాసనసభ్యులు బేబీ నాయన అన్నారు. గురువారము 25 లక్షల రూపాయలు పంచాయతీ నిధులతో చేపట్టిన పనులను గురువారము సర్పంచ్ ఈశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ ల తొ కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మార్కెట్ అంతా పరిశీలించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూరగాయల మార్కెట్ ను ఇంత భారీగా నిధులు వెచ్చించి పాలకవర్గం అభివృద్ధి చేయడం చాలా సంతోషమన్నారు. అలాగే మార్కెట్ అభివృద్ధికి తన వంతు ఎల్లవేళలు సహాయ సహకారాలు అందిస్తామని పాలకవర్గానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు టెంటు లక్ష్మి నాయుడు, సర్పంచులు ఎంపీటీసీలు తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

పల్లెపండుగ పనులు త్వరగా పూర్తి చేయాలి

- త్వరలో రెండో విడత గోకులాలు మంజూరు

- ఉపాధిహామీ పనులపై కలెక్టర్ అంబేద్కర్ సమీక్ష

విశాలాంధ్ర-విజయనగరం: పల్లె పండుగ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. మొదటివిడత గోకులాల నిర్మాణాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. ఉపాధిహామీ పనులపై తమ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడిఓలు, ఎపిఎంలు, పిఆర్ ఏఈలకు పలు ఆదేశాలను జారీ చేశారు.

పల్లె పండుగ పనులు

పల్లె పండుగ కార్యక్రమం క్రింద జిల్లాలో 2042 సిసి రోడ్ల పనులను మంజూరు చేయగా, వీటిలో ఇప్పటివరకు 1969 రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగిందని చెప్పారు. ఇప్పటివరకు 965 పనులు పూర్తయ్యాయని, 315 పనులు ప్రగతిలో ఉన్నాయని, వీటిని వారంలో పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేజ్ అప్‌డేషన్ క్రింద జరుగుతున్న 597 పనులను పదిరోజుల్లో పూర్తి కావాలని స్పష్టం చేశారు. ఉపాధిహామీ కన్వర్జెన్స్ క్రింద రూ.288 కోట్లతో వివిధ పనులను మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులన్నీ మార్చి నెలాఖరులోగా శతశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు సుమారు రూ.52 కోట్లు విలువైన బిల్లులను అప్‌లోడ్ చేయడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా వెంటవెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. పని పూర్తయిన ఒక్క బిల్లు కూడా పెండింగ్ ఉండటానికి వీల్లేదని అన్నారు. మరో వారం రోజుల్లో బిల్లులన్నీ మంజూరవుతాయని చెప్పారు.

గోకులాల నిర్మాణం

మొదటి విడత 996 గోకులాలను మంజూరు చేయగా, 994 గ్రౌండింగ్ అయ్యాయని, వీటిలో 431 పూర్తయ్యాయని చెప్పారు. ఐదు రోజుల్లో మిగిలినవాటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. వీటిని పూర్తి చేయించే బాధ్యత డ్వామా ఏపీఓలదేనని స్పష్టం చేశారు. రైతుల దగ్గరకు వెళ్లి, వారిని చైతన్యపరిచి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఫిబ్రవరి మొదటి వారంలో రెండో విడత క్రింద సుమారు 1000 గోకులాల నిర్మాణాన్ని ప్రారంభించాలని చెప్పారు. గోకులాలకు సంబంధించి సుమారు రూ.2కోట్ల విలువైన బిల్లులను వెంటనే అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఇకనుంచీ క్షేత్రస్థాయిలో పనులను ప్రత్యక్షంగా పరిశీలిస్తామని చెప్పారు.

ప్రహరీగోడల నిర్మాణం

ఉపాధిహామీ పథకం క్రింద రూ.12.5 లక్షలతో 153 పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణాన్ని మంజూరు చేశామని చెప్పారు. ఇప్పటివరకు వరకు ఒక్కటి కూడా గ్రౌండింగ్ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాటికి అన్నిటినీ గ్రౌండింగ్ చేసి, మార్చినాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రౌండింగ్ చేయకపోతే పనులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఉపాధి వేతనదారులకు పని కల్పన విషయంలో ఇప్పటివరకు లక్షా, 69వేల పనిదినాలను కల్పించడం జరిగిందని, ఇంకా మార్చి నాటికి 77 లక్షల పనిదినాలను కల్పించాల్సి ఉంటుందని, ఆ మేరకు లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి ఎస్.శారదాదేవి, పంచాయితీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాల్ మనీ వేధింపులకు నిండు ప్రాణం బలి...

విశాలాంధ్ర-చీపురుపల్లి : కోట్లాది రూపాయల్లో అప్పులను వాడి ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకులకు సైతం అప్పులు తీర్చకుండా పంగనామాలు పెట్టే మహానుభావులు ఎంతోమంది ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు జరుపుతున్న అనేక చట్టాలు వారికి చుట్టాలు గానే మారుతున్నాయి.. అదే అప్పులు సామాన్యులకు సైతానుల వెంటాడి చివరకు ప్రాణాలు తీసుకోవలసిన దుస్థితి ఏర్పడుతుంది.. కాల్ మనీ వేధింపులకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామంటూ గతంలో ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను అమలు చేసినప్పటికీ ఆ వేధింపులు తగ్గలేదు సరి కదా రోజురోజుకీ ఎక్కువవుతుంది నేపథ్యంలో పలువురు సామాన్యులు మృత్యువాత పడుతున్నారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి ప్రధాన కేంద్రంగా నెలసరి వాయిదాలు, వారపు వడ్డీలు, రోజువారి కలెక్షన్ల పేరుతో ఎంతోమంది వ్యాపారస్తులు అనా మత్తుగా ఆర్థిక లావాదేవీలను కొనసాగిస్తూ ప్రభుత్వం కళ్ళు కప్పి మరీ వ్యాపారాలు జరుపుకుంటున్నారు. అలాంటి వారి వద్ద నుండి ఒకరికి తెలియకుండా మరొకరి దగ్గర దొరికిన చోటల్లా అప్పులు చేస్తూ చివరకు వాటిని తీర్చుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే స్థానిక రామాంజనేయ కాలనీలో నివాసం ఉంటున్న వద్దాది తులసి(43) ఆత్మహత్యకు పాల్పడినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఆమెకు చీపురుపల్లి సొంత మార్కెట్లోని ఓ చిన్న దుకాణం ఉండడంతో రోజువారీలతోపాటు నెలసరి వడ్డీలకు కూడా కొంతమంది అప్పులు ఇవ్వడంతో వాటిని తీర్చుకోలేక అప్పులు ఇచ్చిన వారికి సమాధానం చెప్పుకోలేక వారి వేధింపులు ఎక్కువ అవ్వడం కారణంగానే తులసి ఆత్మహత్యకు పాల్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. గత కొద్దిరోజులుగా ఆమె దుకాణం వద్దకు, ఇంటి వద్దకు కొంతమంది అప్పులు ఇచ్చినవారు వెళ్లి అప్పు తీర్చమని వేధించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మనస్థాపానికి గురైన తులసి వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని పలువురు అనుమానిస్తున్నారు. ఆమెకు ఎంతమంది అప్పులు ఇచ్చారన్న దానిపై పోలీసులు సైతం ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ అంశంపై పోలీసులు దృష్టి సారించి కాల్ మనీ చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ దిశగానే తులసి మృతదేహానికి పోస్టుమార్టం జరిగిన అనంతరం పోస్టుమార్టం నివేదిక మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఆత్మహత్య హత్య అనే అంశంపై ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత ఆ దిశగా కేసును దర్యాప్తు చేయనున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా కాళీ ప్రాంసరీ నోట్ల మీద సంతకాలు చేయించుకుని వేలాది రూపాయలలో వడ్డీలకు రుణాలు అందజేస్తున్న పలువురు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల సైతం వడ్డీ డబ్బులకు సైతం వేధింపులకు పాల్పడుతుండడంతో తులసి మరణం తర్వాత అటువంటి వ్యాపారస్తులు సైతం పోలీసులు తమవైపు ఎక్కడ దృష్టి సారిస్తారోనని భయాందోళనలు చెందుతున్నారు. రాజాం నకు చెందిన ఓ ప్రైవేటు బ్యాంకు సిబ్బంది గత కొద్ది రోజులుగా తమ అప్పును చెల్లించాలంటూ తులసిని అధికంగా వేధింపులకు గురి చేయడంతో పాటు ఇంటి వద్దకు కూడా వెళ్లి అనరాని మాటలు అనడంతో తులసి మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికంగా చర్చనీయాంశం మవుతుంది. కాల్ మనీ చట్టప్రకారం నిందితులను అదుపులోకి తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. తులసి భర్త రామ్ సింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ కాల్ మనీ యాక్ట్ ప్రకారం పోలీసులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

మహిళను హత్యచేసిన ఘటనలో ఇద్దరు అరెస్టు

సిఐ నారాయణరావు

విశాలాంధ్ర-రామభద్రపురం: జల్సాలకు అలవాటు పడి తాగడానికి డబ్బులు లేక అభం శుభం తెలియని ఒక వంటరి మహిళను ఇద్దరు తాగుబోతు దండగలు హత్య చేసిన సంఘటన కనుమ పండుగ రోజు కొట్టక్కి గ్రామంలో జరిగింది. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్లో బొబ్బిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరావు వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం కొట్టక్కి గ్రామానికి చెందిన దండు సింహాచలం అనే మహిళ ఒంటరిగా నివసిస్తుంది. కనుమ రోజు రాత్రి 12 గంటల సమయంలో సింహాచలం మలవిసర్జనకు బయటకు వచ్చి యధావిధిగా ఇంటిలోకి వెళ్లి పోయింది. అదే గ్రామానికి చెందిన లో పెట్టి గణేష్, ముత్యాల శ్రీనులు అక్కడే మాటు వేసి సింహాచలం ఇంట్లో చొరబడి ఈమెను డబ్బులకోసం తలగడతో ముఖంపై మోదీ హత్య చేశారు. ఎవరికి అనుమానం రాకుండా సింహాచలం ఇంటి పైన ఉన్న ఫ్యానుకు ఆమె చీరతో ఉరివేసుకున్నట్టు చిత్రీకరించారు. వెంట తెచ్చుకున్న గొడ్డలితో బీరువాని పగలగొట్టి పదివేల రూపాయలు నగదు, ఆమె చెవిలో దిద్దులను ఎత్తుకొని పారిపోయారు. శ్రీను గణేశులు అదే రోజు రాత్రి సమీపంలో ఉన్న చెరువుగట్టు పైకి వెళ్లి ఇద్దరూ చెరో 5000 చొప్పున పంచుకున్నారు. అప్పట్లో పోలీసులు అనుమానాస్పద మృత్తిగా కేసుగా నమోదు చేశారు. పోలీసులు తనదైన శైలిలో విచారణ చేపట్టి గ్రామానికి చెందిన కొంతమంది సహకారంతో నిందితులను పట్టుకుని విచారించగా సింహాచలం ను తామే హతమార్చమని ఒప్పుకున్నారు. నిందితులు గతంలో చిన్న చిన్న దొంగతనాలు చుట్టుపక్క గ్రామాలలో చేసేవారు. వేలిముద్ర ఆధారంగా నిందితులను గుర్తించి గురువారం అరెస్టు చేశామని సీఐ తెలిపారు నిందితులిద్దరిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెలమల ప్రసాదు ఏఎస్ఐ అప్పారావు కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వర్తించాలి

విశాలాంధ్ర-బొబ్బిలి: పారిశుధ్య కార్మికులు విధులు సక్రమంగా నిర్వర్తించాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డ్ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలతో పాత బొబ్బిలి ప్రసాద్ నగర్ కాలనీ, సాయి సార్వాని టౌన్షిప్ మరియు మారుతి నగర్ ఏరియాలలో పర్యటించారు. ప్రసాద్ నగర్ కాలనీలో ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించి తడి చెత్త మరియు పొడి చెత్తలను ఏ విధంగా శాగ్రిగేషన్ చేయుచున్నారో పారిశుధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు, ఖాళీ స్థలములలో చెత్తలు వేయకుండా చూడాలని ఆదేశించారు, త్రాగునీటి సరఫరాను పరిశీలించి నిర్దీత సమయంలో తాగునీరు సరఫరా అవుతున్నది లేనిది మహిళలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సాయి శార్వాని టౌన్షిప్ మరియు మారుతి నగర్ ఏరియాలలో పర్యటించి అక్కడ ప్రజలు పారిశుధ్య కార్మికులు రావడం లేదని కోరగా ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు ఆ ఏరియాలకు వెళ్లేలా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు. రోడ్లు కాలువలు మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరగా అందుకు అంచనాలను తయారు చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారికి ఆదేశించారు.

నాటుసారా తో వ్యక్తి అరెస్ట్, రిమాండ్

విశాలాంధ్ర.రాజాం/వంగర : ఈరోజు వంగర మండలం కోతుల గుమ్మడ గ్రామంలో రాజాం, ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్ నాటుసారా అమ్మకాలను నిరోదించే కార్యక్రమం లో భాగంగా దాడులు చేసి గ్రామంలో బొత్స మురళి అను వ్యక్తి వద్ద 3.6 లీటర్లు కలిగి ఉన్నందున అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ ఆర్.జై భీమ్ మాట్లాడుతూ కోతుల గుమ్మడ గ్రామంలో గానీ చుట్టు పక్కల గ్రామాల కు చెందిన వారు ఎవరైనా గాని నాటుసారా అమ్మకాలు నిర్వహిస్తున్నట్లయితే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరడమైనది.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-వేపాడ/కొత్తవలస : జిల్లా వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన బోజంకి రామునాయుడుని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కొత్తవలస తన క్యాంప్ కార్యాలయంలో దుస్సా లువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెలమల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం హర్షణీయమని అలాగే వెలమల అభివృద్ధికి ఏనలేని కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు,జడ్పీటీసీ శానాపతి అప్పారావు,మండల పార్టీ అధ్యక్షులు మమ్ములూరి జగన్నాథం,వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు,సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు నీరుజోగి వెంకటరావు,జేసీఎస్ మండల ఇంచార్జి బోజంకి శ్రీను,వేపాడ మండల సర్పంచులు మురిపిండి గంగరాజు,రుద్ర వెంకటరావు,కర్రి యశోధ,నౌడు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు బొబ్బిలి క్రీడాకారులు

విశాలాంధ్ర-బొబ్బిలి: ఈనెల 28, 29, 30 తేదీలలో హైదరాబాదులో కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో జరిగే జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు పట్టణము నుండి ఐరిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన ఎస్. జాజిలి, 9వ తరగతి. శ్రీ చైతన్య టెక్నో స్కూల్ చెందిన డి.ఆదిత్య, పదవ తరగతి, నారాయణ స్కూల్ కు చెందిన బి. శివరామకృష్ణ, పదవ తరగతి క్యాడిట్, విభాగాల్లో పాల్గొంటున్నట్లు బొబ్బిలి తైక్వాండో సీనియర్ కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు ఈ క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున విజయనగరం జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ సి. హెచ్. వేణుగోపాలరావు ఆధ్వర్యంలో పాల్గొంటున్నట్లు కోచ్ ప్రసాద్ తెలిపారు. ఈ క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున జాతీయస్థాయిలో పాల్గొనడం పట్ల ఎమ్మెల్యే బొబ్బిలి తైక్వాండో క్లబ్ అధ్యక్షులు బేబీ నాయన ఈ క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ జాతీయస్థాయిలో విజయం సాధించాలని తైక్వాండో క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

బీసీ వసతిగృహానికి సొంత భవనాన్ని కేటాయించండి

ఏపీఎస్ జేఏసీ

విశాలాంధ్ర-రాజాం: స్థానిక బీసీ కళాశాల వసతి గృహం వద్ద ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ 120 మందికి పైగా ఉన్న కళాశాల వసతి గృహానికి ఇప్పటివరకు సొంత భవనం లేకపోవడం అన్యాయమని ఆయన అన్నారు. విజయనగరం జిల్లాలో రెండో అతిపెద్ద అధిక స్థాయిలో విద్యాసంస్థలు కలిగిన రాజాం పట్టణానికి వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ఈ వసతిగృహంలో ఉంటున్నారు. ఇంకా భవనం చాలక చాలామంది విద్యార్థులు వేరేచోట్లకి అలాగే అధిక మొత్తంలో వసూలు చేసే ప్రైవేట్ హాస్టల్లో బస చేస్తున్నారు. కనుక విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సొంత భవనాన్ని కేటాయిస్తారని విద్యార్థుల బాధను అర్థం చేసుకుంటారని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ పట్నాయక్ పలువురు పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి ఆకస్మిక తనిఖీ



విశాలాంధ్ర-భోగాపురం: జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి జీవన్ రాణి గురువారం మధ్యాహ్నం పోలిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మండలంలో ఇటీవల సోకిన అతిసార కేసుల గురించి అరా తీశారు. ఇటీవల 4 కేసులు వచ్చాయని వారు భోగాపురం, భీమిలి ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆరోగ్యముగానే ఉన్నారని సి.ఎచ్.ఓ.జయకుమారి ఆమెకు తెలిపారు. అతిసారం వ్యాధి పై సిబ్బంది అప్రమత్త ముగా ఉండాలని, గ్రామాల్లో బావుల్లో క్లోరినేషన్ చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. పి.ఎచ్ సి. కి రోగులు ఎంతమంది వచ్చారు? ఎంతమందికి చి కిత్స చేశారు? ఎంతమందికి రక్త పరీక్షలు చేశారని ల్యాబ్ టెక్నీషియన్ని అడిగి రిజిస్టర్ ను పరిశీలించారు. గ్రామాల్లో ఇంటింటికి లెప్రసీ సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసు కున్నారు..పి.ఎచ్.సి.లో కుక్క కాటు ఇంజెక్షన్లు నిల్వ లపై ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఆమె వెంట హెల్త్ సూపర్ వైజర్ సూరిబాబు, సి.ఎచ్.ఓ జయకుమారి, సీనియర్ సహాయకులు శ్రీనివాస్ లు ఉన్నారు.

కణపాకలో తాసిల్దార్ కార్యాలయం, 3వ పట్టణ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు నిర్ణయం

స్థల పరిశీలన చేసిన కలెక్టర్, ఎస్పి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక కణపాకలో అర్బన్ తాసిల్దార్ కార్యాలయం, 3వ పట్టణ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎస్పి వకుల్ జిందాల్ గురువారం స్థల పరిశీలన చేశారు. ఇక్కడ సర్వే నెంబరు 15/1 లో సుమారు ఎకరా స్థలాన్ని ఈ భవనాల నిర్మాణం కోసం పరిశీలించారు. తాసిల్దార్ కూర్మనాధరావును అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ స్థలాన్ని రెండు భాగాలుగా చేసి, సగం తాసిల్దార్ కార్యాలయానికి, మిగిలిన సగం పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించాలని ఆదేశించారు. వీరివెంట రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

నేడు ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల శిక్షణ

రాష్ట్ర స్థాయి అధికారుల హాజరు

విశాలాంధ్ర-విజయనగరం: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనుల నిర్వహణపై జిల్లాలోని క్షేత్ర సహాయకులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం 24వ తేదీ శుక్రవారం నగరంలోని ఆనందగజపతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్టు డ్వామా పిడి శారదా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా బి ఆర్ అంబేద్కర్, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సంచాలకులు వై వి కె షణ్ముఖ కుమార్, కన్వర్జెన్స్ జాయింట్ కమిషనర్ జె. సునీత, గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ ఎం. శివ ప్రసాద్ పాల్గొంటారని పేర్కొన్నారు.

కానిస్టేబుల్స్ ఎంపిక ప్రక్రియలో పిఈటిల సేవలు అభినందనీయం

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించిన స్టైపెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాల ప్రక్రియలో పాల్గొన్న పి.ఈ.టి.ల సేవలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో కొనియాడి, అభినందించి, వారికి జ్ఞాపికలను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ స్టైపెండరీ కానిస్టేబుల్స్ నియామకాల ప్రక్రియలో భాగంగా డిసెంబరు 30 నుండి జనవరి 22 వరకు పోలీసు పరేడ్ గ్రౌండులో ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఎం.టి./పి.ఈ.టి. పరీక్షలను నిర్వహించారు. పోలీసు పరేడ్ గ్రౌండులో చేపట్టిన పి.ఈ.టి. పరీక్షలనిర్వహణలో జిల్లాలో వివిధ జిల్లా పరిషత్ పాఠశాలల్లో పిఈటిలుగా పని చేస్తున్న వారి సేవలను వినియోగించుకున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. అభ్యర్థులకు నిర్వహించిన 1600మీటర్ల పరుగు, లాంగ్ జంప్, 100మీటర్లు పరుగు నిర్వహణలో (1) కస్పా హై స్కూలులో పి.ఈ.టి.గా పని చేస్తున్న కే. గోపాల్ (2) గంట్యాడ జెడ్.పి.హెచ్. స్కూలులో పి.ఈ.టీ.గా పని చేస్తున్న పి.వి.ఎస్.ఎన్.రాజు (3) చింతలపేట జెడ్. పి.టి. హెచ్. స్కూలులో పి.ఈ.టి.గా పని చేస్తున్న కే.లక్ష్మణ (4) గాజులరేగ జెడ్.పి.హెచ్.స్కూలులో పి.ఈ.టి.గా పని చేస్తున్న జి. రవికుమార్ (5) పసుపాం జెడ్.పి. హెచ్.స్కూలులో పి.ఈ.టీ.గా పని చేస్తున్న పి. లీలా కృష్ణ (6) వి.టి. అగ్రహారం జెడ్.పి. హెచ్.స్కూలు లో పి.ఈ.టి.గా పని చేస్తున్న డి.ప్రవీణ్ కుమార్ ల సేవలను వినియోగించుకున్నామన్నారు. పోలీసు కానిస్టేబుళ్ళ ఎంపిక ప్రక్రియలో 16రోజులపాటు ప్రతీ రోజూ వేకువజాము నుండి పి.ఈ.టి. సేవలందించారని, వారి సేవలను కొనియాడి, అభినందించి, జ్ఞాపికలనుఅందజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిఐ ఎ.వి.లీలారావు, విజయనగరం రూరల్ సిఐ బి. లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఓటు హక్కు విధులు, బాధ్యతలపై కరపత్రం విడుదల విడుదల చేసిన ఎమ్మార్వో అరుణకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జనవరి 25 జాతీయ ఓటర్స్ దినోత్సవం పురస్కరించుకొని మధ్యాహ్నం మూడు గంటలకు ఎస్ కోట పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఓటరు అక్షరాస్యత వేదిక తయారుచేసిన ఓటరు హక్కులు విధులు బాధ్యతలు తెలియజేసే కరపత్రాన్ని ఎస్.కోట మండల తహసీల్దార్ మరియు సహాయ ఓటర్ల ఎన్నికల అధికారి ఎం అరుణ్ కుమారి తో విడుదల చేయడం జరిగినది ఈ సందర్భంగా అరుణ్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రజాస్వామ్యం కలిగిన దేశం భారతదేశం అని ప్రజాస్వామ్యానికి ఓటు పునాది వంటిదని ఓటరికి తమ హక్కులు విధులు బాధ్యతలు తెలియజేసే స్వచ్ఛంద సంస్థ ఓటరు అక్షరాస్యత వేదిక అని ఈ వేదిక ద్వారా తయారుచేసిన కరపత్రాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించడం చాలా ఆనందంగా ఉన్నదని వేదిక ప్రతినిధులకు నా యొక్క ప్రత్యేక అభినందనలు తెలియజేయుచున్నానని అన్నారు వేదిక వ్యవస్థాపకులు డి సూర్యరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు పునాది అయితే ఎన్నికలు ఆక్సిజన్ వంటివని రాజకీయ పార్టీలు దిక్సూచి లాంటివని మహాత్మా గాంధీ ఈ దేశానికి స్వాతంత్రం అందిస్తే అంబేద్కర్ గారు ఈ దేశానికి మంచి రాజ్యాంగాన్ని అందించి దేశంలో పుట్టిన 18 సంవ త్సరాలు నిండిన ప్రతి పౌరునికి కుల మత ప్రాంత వర్ణ వర్గ పేద ధనిక తేడా లేకుండా ప్రజల ప్రాణమానాలకు ఎలాగైతే విలువ కట్టలేము అలాగే విలువ కట్టలేని వజ్రాయుధం లాంటి ఓటు హక్కును రాజ్యాంగం ద్వారా కల్పించారని అన్నారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎన్నికల ఉపతాహసిల్దారు పి సునీత రిటైర్డ్ తహసిల్దారు వేదిక ప్రతినిధి వి సన్యాసప్పుడు ఎల్ సాంబమూర్తి ఆర్ సూర్యదేముడు వెంకటేశ్వర్లు డి ధనుంజయ్ మొదలగు వారు పాల్గొన్నారు అని మీడియా ప్రతినిధులకు డి సూర్యారావు తెలియజేయుచున్నారు.

సమస్య పరిష్కారమయ్యేవరకు తగ్గేదిలేదు

సర్వే ఎంప్లాయిస్ అసోషియేషన్ నిర్ణయం

మంత్రి కొండపల్లికి సమస్యపై వినతి

విశాలాంధ్ర-విజయనగరం : తమ సమస్యలను పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేదిలేదని జిల్లాలోని సర్వే ఎంప్లాయిస్ అసోషియేషన్ గట్టి నిర్ణయంతో ఉంది. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు తమను దారుణంగా చూస్తున్నారని, ఇష్టానుసారంగా దుర్భాషలాడుతున్నారని ఆరోపిస్తూ అందుకు తామంతా శాంతి యుతంగా నిరసన తెలియజేస్తున్నామని అసోషియేషన్ అధ్యక్షుడు చౌదరి వెంకటరావు చెబుతున్నారు. కానీ తమ బాధలు పట్టించుకోకుండా అసోషియేషన్ అధ్యక్షునిగా ఉన్న తనను హెడ్ ఆఫీస్‌కు సరెండర్ చేయడం అత్యంత దారుణమన్నారు. సర్వే ఉద్యోగులను ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వం ఇచ్చిన సమయంలోగా గ్రీవెన్స్ పరిష్కారం చేయాల్సి వుండేలా చూడాలని, తన సరెండర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈవిషయమై బుధవారం విజయ నగరం ఎమ్మెల్యే అధితి గజపతిరాజును కలిసి తమ సమస్య విన్నవించగా, గురువారం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేసారు. ఈసమస్యను తెలుసుకున్న మంత్రి కొండపల్లి పరిష్కా రంపై హామీ ఇచ్చారు. అయితే తమకు ఖచ్చితమైన హామీతో పాటు తమ జిల్లా అసోషియేషన్ అధ్యక్షుని సరెండర్‌ను రద్దు చేస్తేనే తమ నిరసన ఆపుతామని ఉద్యోగులు ఖరాఖండీగా చెబుతున్నారు. గురువారం సాయంత్రం 6గంటలకు సైతం తగిన పరిష్కారంపై సమాచారం అందకపోవడంతో శుక్రవారం సైతం విధులను బహిష్కరించడం జరుగుతుందని ఉద్యోగులు తెలిపారు.

ఎమ్మెల్యే బేబినాయన ఆద్వర్యంలో బొబ్బిలి యుద్ధం లో వీరోచితంగా పోరాడిన వీరులకు నేడు ఘన నివాళి

విశాలాంధ్ర-బొబ్బిలి : ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక ప్రముఖ ఘట్టంగా పేరుగాంచిన బొబ్బిలి యుద్ధం. 1757 జనవరి 24న జరిగిన బొబ్బిలి యుద్ధంలో వీరోచితంగా పోరాడిన వీరులకు రేపు శుక్రవారం ఉదయం 09:00 లకు బొబ్బిలి యుద్ధ స్థంభం మరియు తాండ్ర పాపారాయుడు విగ్రహం వద్ద బొబ్బిలి రాజా వంశీయులు ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన), మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి మండల చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు లు ఘనవాళులు అర్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో బొబ్బిలి రాజవంశీయుల అభిమానులంతా పాల్గొనవలసినదిగా ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) పిలుపునిచ్చారు.

మార్కెట్ యార్డులో నూతన స్టోరేజ్ పోయింట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : స్థానిక ఏఎంసీ మార్కెట్ యార్డులో నూతన స్టోరేజ్ పోయింట్ ను కూటమి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు(బేబీ నాయన) ప్రారంభించారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ విజయనగరం వారిచే నిర్వహించబడే ఈ గోడౌన్ ఏర్పాటు చేయడం వలన, సుమారు 44 మంది కళాశీలకు ఉపాధి కలుగుతుందని అన్నారు.నూతన గోడౌన్ ఏర్పాటు చేసి తమకు ఉపాధి కల్పించిన ఎమ్మెల్యే బేబీనాయనకి కళాశీలు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులు డ్రోన్ సాయంతో పురుగు మందు పిచికారి చేయాలి

వ్యవసాయ అధికారి ఈ నిర్మల

విశాలాంధ్ర డెంకాద: మండలంలోని అక్కివరం గ్రామంలో గురువారం మండల వ్యవసాయశాఖ అధికారిని పూడి నిర్మల ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటలో డ్రోన్ సహాయముతో పురుగు మందు స్ప్రే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రోన్ స్ప్రేయర్లను ఉపయోగించడం ద్వారా కొన్ని లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. తక్కువ సమయం తో పిచికారి, తక్కువ మంది కూలీలతో పిచికారిచేయడం, సమతుల్యంగా పిచికారి చేయడం, దీనితోపాటు పర్యావరణానికి హాని తక్కువ ఉంటుందని తెలిపారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము దినదినాభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పంటల సస్యరక్షణలో ప్రస్తుతం అధునాతన స్ప్రేయర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి అన్నారు. చీడ, పీడ ల నివారణ మందులు పిచికారి చేసే కూలీలు గ్రామాల్లో ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు ఉపయోగించినట్లయితే పెట్టుబడి తగ్గి లాభసాటిగాఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మాజీఎంపీపీ, నెల్లిమర్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు, ఏపీ సి ఎం ఎఫ్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద్, అసిస్టెంట్ డైరెక్టర్ విజయనగరం ఏ నాగభూషణరావు, పూసపాటిరేగ ,నెలిమర్ల మండలాల వ్యవసాయ శాఖ అధికారులు కే .నీలిమ, ఎం. పూర్ణిమ, ఇతర వ్యవసాయ శాఖ అధికారులు ఆదర్శ రైతులు గ్రామ వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌కై పోలీసు, రెవెన్యూ అధికారులతో సమావేశం

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి సాయి కళ్యాణ్ చక్రవర్తి ఆదేశాల మేరకు తేదీ 08.03 2025 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ కు సంబంధించి విజయనగరం జిల్లా పోలీస్ అధికారులతో మరియు రెవెన్యూ అధికారులతో జిల్లా కోర్టు సమావేశ మందిరంలో సమావేశమును ఏర్పాటుచేశారు ఈ సమావేశంలో రాజీ కాదగ్గ అన్ని క్రిమినల్ కేసులను చెక్ బౌన్స్ కేసులను గుర్తించి, స్పెషల్ డ్రైవ్ చేపట్టి వాటిని జాతీయ లోక్ అదాలత్ లోపరిష్కరించాలని సూచించారు. తద్వారా కక్షిదారులకు డబ్బు సమయం వృధా కాదని తెలియజేశారు సమావేశంలో మొదటి జిల్లా అదనపు న్యాయమూర్తి ఎం మీనా దేవి,జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ కార్యదర్శి, టీవీ రాజేష్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జెడ్ దేవీ రత్నకుమారి ,అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి బి .రమ్య, మొబైల్ కోర్టు న్యాయమూర్తి పి బుజ్జి తదితర్లు పాల్గొన్నారు.

నవదుర్గ అమ్మవారి హుండీ ఆదాయం రూ.1.31,457

విశాలాంధ్ర-రాజాం: రాజాం పాత బస్టాండ్ ఆవరణలో వెలిసి ఉన్న శ్రీ నవదుర్గ అమ్మవారి దేవాలయంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది. ఈవో పొన్నాడ శ్యామల రావు ఆధ్వర్యంలో జరిగిన హుండీల లెక్కింపునకు పర్యవేక్షణాధికారిగా శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి దేవస్థానం ఈ.వో బీ.వి.మాధవరావు హాజరయ్యారు.85 రోజులకు హుండీ ఆదాయం రూ.1,31,457 ? రూపాయలు వచ్చిందని ఈవో వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త వానపల్లి నరసింహారావు, అర్చకులు రామాయణ శ్రీనివాస శర్మ, రంప రామచంద్ర శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తోటపాలెం,వీటి అగ్రహారం పరిధిలో విద్యుత్తు అంతరాయం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో తోటపాలెం,వీటి అగ్రహారం విద్యుత్తు సబ్ స్టేషన్ల పరిధిలో నేటి ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ కు అంతరాయం కలుగునని విజయనగరం అర్బన్ ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.త్రినాధరావు గురువారం తెలిపారు.33/11 కెవి తోటపాలెం సబ్ స్టేషన్ లో గల కొత్త బ్రేకర్ పనులు, 33/11 కెవి ఒంటితాడి సబ్ స్టేషన్ లో నిర్వహణ పనులు మరియు ఫీడర్ల మీద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే క్రమములో మరమత్తు పనులను సరి చేసే సమయంలో తోటపాలెం సబ్ స్టేషన్ పరిధిలో గల బ్యాంక్ కాలనీ, శ్రీరామ్ నగర్, గోపాల్ నగర్, ఇందిరా నగర్, నాగోజీపేట, రైల్వే స్టేషన్ రోడ్, బొత్స పేట,సెంట్రల్ బ్యాంక్ ఏరియా,తిరుమల హాస్పిటల్ ఏరియా, ఆర్టీసీ కాంప్లెక్స్ ఏరియా , బాలాజీ నగర్,నాయుడు కాలనీ, సాయి నగర్,నరసింహ నగర్, సిద్దార్ధ నగర్ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా ఒంటితాడి సబ్ స్టేషన్ పరిధిలో గల విటి అగ్రహారం ఇండస్ట్రియల్ ఏరియా కి,వీటి అగ్రహారం, బిసి కాలనీ, ప్రదీప్ నగర్, మజ్జిపేట,రొంగలివీధి, సంతోష్ నగర్, ప్రియానగర్ , దుర్గా నగర్, ఎట్క జంక్షన్, తదితర ప్రాంతాలలో విద్యుత్ అంతులేని కలుగునని ఇఇ త్రినాధరావు పేర్కొన్నారు. వినియోగదారుల సహకరించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

కళ్లెంపూడి లో మెగా ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర -లక్కవరపుకోట: మండలంలోని కళ్లెంపూడి గ్రామంలో గురువారం మెగా ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని లక్కవరపుకోట పశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కోరాడ గాయత్రి తెలిపారు. ఈ మెగా ఉచిత పశు వైద్య శిబిరంలో 8 పశువులకు కృత్రిమ గర్భాధారణ ఇంజక్షన్లు, 14 పశువులకు చూ లు తనిఖీలు చేసి, 21 పశువులకు గర్భకోసవ్యాధులకు చికిత్సలు, 26 సాధారణ చికిత్సలు, 29 పే య్యి ల కు, 36 పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జంతు సంక్షేమ పక్ష ఉత్సవాలలో భాగంగా (జనవరి 14 నుంచి 30 వరకు) రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పశు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో సదరం సర్టిఫికెట్లు వెరిఫికేషన్

విశాలాంధ్ర -గజపతినగరం: ప్రాంతీయ ఆసుపత్రి నందు గురువారం ఎంపీడీవో కళ్యాణి ఆధ్వర్యంలో ప్రత్యేక పెన్షన్ దారుల సదరం సర్టిఫికెట్లను వెరిఫికేషన్ నిర్వహించారు అనంతరం ఇందులో పెన్షన్ దారులు పాల్గొని వెరిఫికేషన్ చేయించుకున్నారు ముందుగా బొండపల్లి మండలం అంబటి వలస బిరాజేరు గ్రామాల వారు చేయించారు అవసరమైన మేరకు వారికి ఆసుపత్రి వారు స్కానింగ్ ఎక్సరే లో నిర్వహించారు శ్రీకాకుళం నుండి డాక్టర్ల టీం వచ్చి ఈ వెరిఫికేషన్ చేయించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఈవో పి ఆర్ డి సుగుణాకర్ రావు జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

గర్భం సబ్ స్టేషన్ పరిధి గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర -మెరకముడిదాం: మండలంలో శుక్రవారం గర్భాం సబ్ స్టేషన్ పరిధిలో కొత్త బ్రేకర్ అరేంజ్మెంట్ మరియు సబ్ స్టేషన్ మెంటినెన్స్ చేయు కారణంగా గర్భాం సబ్‌స్టేషన్ పరిధి లో ఉన్న గ్రామాలు అనగా గర్భాం, పెదమంత్రిపేట, బైరిపురం,నరసయ్య పేట, గొట్టిపల్లి, బుదరాయవలస, కొత్త కర్ర, కొర్లాం, సిరియాలపేట, కుంచిగుమడం, బిల్లలవలస, ఇప్పలవలస, చినబంటుపల్లి, సింగవరం, పతివాడపేట, వాసుదేవపురం, బోడం దొరవలస , చినమంత్రిపేట, లంకిపేట, చెల్లాపురం, చినరవ్యాం, పెదరవ్యాం, విశ్వనాథ పురం, కిలారిపేట గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయబడుతుంది కావున ప్రజలందరూ సహకరించగలరని త్రినాథ డిఈ డిప్యూటీ ఎడ్యక్యూటివ్ ఇంజనీర్ రమణ తెలియజేశారు.



ఎంపిడిఓ ఆధార్ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-రాజాం: రాజాం మండలంలోని రాజయ్యపేట లో గురువారం జరుగుతున్న ఆధార్ నమోదు కేంద్రాన్ని ఎంపిడిఓ వావిల పల్లి శ్రీనివాసరావు

నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి నాయకులను తీర్చిదిద్దాలి

కొత్తా సాయి ప్రశాంత్

విశాలాంధ్ర-రాజాం: రాజాం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు. రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో విలాసవంతమైన జీవితాన్ని విడిచిపెట్టి అహర్నిశలు శ్రమించి తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేసిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని తెలియచేశారు. అలాగే అణువణువునా దేశభక్తి కలిగి అపారమైన ధైర్య సాహసాలతో బ్రిటీష్ వారి గుండెల్లో భయాన్ని పుట్టించి, కొన్ని కోట్ల మంది భారతీయులకు అండగా నిలబడి ధైర్యాన్ని ఇచ్చి, చివరి క్షణం వరకు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి స్ఫూర్తి ప్రదాతగా చిరంజీవిగా ఎప్పటికీ భారతీయుల హృదయాల్లో నిలిచిపోయేలా జీవించిన సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని మనం కూడా నైతిక ధైర్యంతో దేశ భక్తిని నింపుకుని సమాజ హితం కోసం జీవించాలని జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పెంకి చైతన్య కుమార్, మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పెంకి చైతన్య కుమార్, మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ, శ్రీ విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ గట్టి పాపారావు, జ్ఞానజ్యోతి స్కూల్ కరస్పాండెంట్ నడికొప్పల తారకేశ్వరరావు, కోల్లూరు తిరుమలేశ్వర రావు, అచ్యుతం, ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్, దామెరా రాజా, జ్ఞాన జ్యోతి స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి కొళాయిలను ప్రారంభించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలంలోని తిమిడి గ్రామ పంచాయతి గంగిరెడ్లపాలెం లో సుమారు 4 లక్షల రూపాయల మండల పరిషత్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటి ఇంటి కుళాయిలు ఎంపీపీ సండి సోమేశ్వరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు, వైస్ ఎంపీపీ ,ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ రాష్ట్ర డైరెక్టర్ శ్రీమతి ఇందుకూరి సుధారాణి ప్రారంభించారు ఈ కార్యక్రమం లో మేజర్ పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోషి కుమారి, తిమిడి సర్పంచ్ వబ్బిన త్రినాధమ్మ , ఎంపీటీసీ పడాల ధర్మారావు, జనసేన నాయకులు వబ్బిన సన్యాసినాయుడు, అర్డబ్ల్యూఎస్ జేఈఈ ఝాన్సీ, నీటి సంఘం చైర్మన్ వబ్బిన కాటమయ్య , మాజీ సర్పంచ్ కారుకొండ వెంకటరావు , మాజీ ఎంపీటీసీ బోజంకి గోవింద్ ,ఎస్ కోట వార్డ్ మెంబెర్ కృష్ణవేణి ,రేవాళ్ళపాలెం సర్పంచ్ రామకృష్ణ , పోతనాపల్లి మాజీ సర్పంచ్ పోతయ్య,మోపడ శ్రీను , యువ నాయకులు వబ్బిన సతీష్ మరియు సచివాలయం సెక్రటరీ బంగారు నాయుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎంకెవలస,కలగాడలలో పశువైద్యశిబిరాలు

విశాలాంధ్ర -జామి: మండలంలోని ఎంకెవలస, కలగాడ గ్రామా లలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరాలను గురువారం నిర్వహించారు. ఎంకెవలసలో జామి పశు వైద్యాధికారి డా.అవనాపు అప్పలనాయుడు చికిత్స అందించగా, ఈశిబిరాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, సర్పంచ్ ప్రతినిధి బంటుపల్లి సంతోష్‌లు ప్రారంభించారు. ఈశిబిరంలో 61దూడలకు,116 పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమాన్ని వెటర్నరీ డిడి డా. మహాలక్ష్మి, వ్యాధినిర్ధారణా కేంద్రం ఎడి డా. రాంప్రసాద్‌లు పర్యవేక్షించారు. అలాగే కలగాడలో పశువైద్యాధికారి డా. నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి స్థానిక సర్పంచ్ బాదిరెడ్డి సత్యవతి, మాజీ సర్పంచ్ రాయవరపు మాధవి, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు రాయవరపు శ్రీను,నీటి సంఘం అధ్యక్షుడు చప్ప రామకృష్ణ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మండలంలో డిపివో ఆకస్మిక పర్యటన

విశాలాంధ్ర-జామి: మండలంలోని పలు గ్రామాలలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు గురువారం అకస్మికంగా పర్యటించారు. ముందుగా జెడివలస గ్రామంలో ఉన్న ఎస్‌డబ్ల్యూ పిసిని తనిఖీ చేసారు. చెత్తనుంచి సంపద తయారీ విదానంపై వివరాలడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పలు సమస్యలపై గ్రామ కార్యదర్శి హేమాంజలి పలు విషయాలను తెలియజేసారు. అనంతరం విజినిగిరి పంచాయతీ కార్యాలయానికి వెళ్ళి రికార్డులను తనిఖీ చేసారు. ఓడిఎఫ్ స్టేటస్‌పై ఆరాతీసారు. అలాగే స్వమిత్వ సర్వే గురించి వివరాలు తెలుసుకున్నారు. గ్రామ కార్యదర్శి కె.సుజాత పంచాయతీ అభివృద్ధి పనులపై వివరించారు. ఈకార్యక్రమంలో డిపివో వెంట జిల్లా కోఆర్డినేటర్ బివిఎస్‌కెఎన్ పట్నాయిక్, ఇవోపిఆర్‌డి ఉమాతోపాటు విజినిగిరి సర్పంచ్ కిలారి సూర్యారావులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రత్యేక అధికారి ఆకస్మిక తనిఖీ



విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో రెవిన్యూ సదస్సులలో వచ్చిన వినతులు పరిస్కారించిన తీరు పరిశీలించవలసిందిగా కలక్టర్ వారు నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు అదేశములు జారీ చేయగా, కలక్టర్ వారి అదేశాల మేరకు, బొబ్బిలి నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ నూకరాజు గురువారం తహసీల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా సందర్శించి, ఇప్పటివరకు పరిష్కరించిన దరఖాస్తులు పరిశీలించి అర్జీ దారులతో ఫోన్ ద్వారా సంప్రదించి వారి యొక్క అభిప్రాయములు తెలుసుకున్నారు.రెవిన్యూ సదస్సుల పరిస్కారంలో తెర్లాం మండలం లో అర్జీదారులు సంతృప్తిని వ్యక్తంచేసి యున్నారని, ఫైల్స్ నిర్వహణ కూడా సంతృప్తికరం గా ఉన్నదని ప్రత్యేక అధికారి వారు తెలిపారు. మొత్తం 293 వినతులు శ్వీకరించగా ఇప్పటివరకు 138 వాటిని పరిస్కరించుట జరిగినది అని తహసీల్దార్ హేమంత్ కుమార్ విలేకర్ల తో తెలిపారు.

గడ్డి ట్రాక్టర్ బోల్తా : రాకపోకలకు అంతరాయం



విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని ఆకుల సీతంపేట సమీపంలో అనందపురం సోంపురం రహదారిలో రోడ్డుకు అడ్డంగా గడ్డి ట్రాక్టర్ బోల్తావపడడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడ్డారు. సీతంపేట గ్రామ సమీపంలోని పొలాల్లో ఉన్న గడ్డిని ట్రాక్టర్ పై ఎక్కించి రహదారిపై వస్తుండగా అకస్మాత్తుగా ట్రాక్టర్ బోల్తా కొట్టింది. దీనివలన ఏ విధమైన ప్రాణ నష్టం లేకపోయినా వాహనదారులు రాకపోకలకు తీవ్ర అవస్థలు పడ్డారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు
విద్యా సామగ్రి, స్వెట్టర్ల వితరణ

విశాలాంధ్ర-జామి: మండలకేంద్రమైన జామిలోని మాధవరాయమెట్ట వద్దనున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలువురుదాతల సహకారంతో విద్యా సామగ్రి, చలికాలంలో వినియోగించుకునేందుకు స్వెట్టర్లను గురువారం పంపిణీచేసారు. సీనియర్ జర్నలిస్టు వలపు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విజయనగరం ఒకటవ పట్టణ సిఐ ఎస్.శ్రీనివాస్, జామి ఎస్‌ఐ వీర జనార్ధన్, మండల విద్యాశాఖాధికారి-2 కె. గంగరాజు, ప్రముఖ న్యాయవాధి బివి.రమణారావు, చింతాడ సర్పంచ్ అప్పాన సుబ్రహ్మణ్యంలు హాజరయ్యారు. ముందుగా విద్యార్థులకు సామాగ్రిని అతిథిలు చేతుల మీదుగా అందజేసారు. ఈసందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ వలస కూలీలుగా ఇక్కడకు వచ్చిన ఎస్‌టి, ఎస్సీ కులాలకు చెందిన వారంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించుకుంటున్నారని, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు ఇటువంటి కార్యక్రమాలు చాలా అవసరమని అన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులను, ముఖ్యంగా పోలీసు అధికారులను విద్యార్థులకు ప్రేరణగా చూపించాలన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి తనను ఆహ్వానించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల పరిస్థితి చూసి..చలించి..

పంపిణీ కార్యక్రమానికి తన భర్త, ఒకటవ పట్టణ సిఐ శ్రీనివాస్‌తోపాటు కార్యక్రమా నికి వచ్చిన సిఐ సతీమణి నీరజ పాఠశాల పరిస్థితిని, విద్యార్థుల సౌకర్యాలను గురించి తెలుసుకున్నారు. పాఠశాల గోడలు రంగు వెలిసి పోవడం చూసి చలించిపోయారు. వెంటనే ఆమె పాఠశాలకు పూర్తిగా రంగులు వేయించి అందంగా తయారు చేయాలని రూ.10వేల నగదును పాఠశాల హెచ్‌ఎం, పేరెంట్స్ కమిటీకి అందజేసారు. ఆమె దాతృత్వాన్ని చూసి అక్కడి ఉన్నవారంతా ఆశ్చర్యపోయారు. ఆమె చేసిన పనిని తన భర్త శ్రీనివాస్ ఆమెను ఎంతగానో అభినందించారు. ఈకార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ కిలో కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువరన్ గెలిపించండి

ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంజుల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మ ను గెలిపించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల అన్నారు గురువారంజిల్లాలో ప్రచార నిమిత్తం పాఠశాలలను సందర్శించారు. అనంతరం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూసమస్యల పరిష్కారంలో రఘువర్మ ముందుంటారని, గత ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయుల్లో అభద్రతాభావాన్ని పెంచారని, ఇది సరికాదని వారి మీద కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ఉపాధ్యాయులలో ధైర్యాన్ని నింపిన వ్యక్తి రఘువర్మని అన్నారు. గడిచిన ఐదున్నర సంవత్సరాలలో ఉపాధ్యాయ వర్గాన్ని ఏ ఒక్కరోజు కూడా వీడి ఉండలేదని, వారి సమస్యలపై తమ గళాన్ని శాసనమండలలో వినిపించారని,అలాంటి వ్యక్తిని గెలిపించుకోవాలని, వారి గెలుపు ఉపాధ్యాయులకే గర్వ కారణం అన్నారు. ప్రస్తుత విద్యారంగ పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నాయని, యాప్ ల గోల ఇంకా తగ్గలేదని, ఆర్థిక బకాయిలు పూర్తిస్థాయిలో విడుదల చేయలేదని, పిఆర్సి కమిషన్ వేసే సమయం కూడా దాటిపోయిందని, డీఎలు ఊసే లేదని, సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యమని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఒక ఎమ్మెల్సీగా ఉద్యమాలలో పాల్గొంటూ ఆ సమస్యలు శాసనమండలిలో వినిపిస్తూ వాటి పరిష్కారాన్ని తీవ్ర స్థాయిలో రఘువర్మ కృషి చేశారని, ప్రస్తుత సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించే రఘువర్మ అభ్యర్థిత్వాన్ని మరోసారి బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుకారి బాబు, ప్రధాన కార్యదర్శి పాల్తేరి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు జోగినాయుడు, రాష్ట్ర కౌన్సిల్ రవి, పట్టణ శాఖ ఉపాధ్యక్షులు సంపూర్ణలత, శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

కరకవలసలో చురుగ్గా సిసి రోడ్డు పనులు

రూ.10 లక్షలు ఉపాధి హామీ పథకం నిధులు

విశాలాంధ్ర-వేపాడ: మండ లంలోని కరకవలస గ్రామం లో పల్లె పండుగ కార్య క్రమం జోరందుకుంది. ఇందులో భాగంగా సిసి రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామానికి చెందిన కూటమి నాయకులు జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సుంకరి అప్పారావు,టిడిపి సీనియర్ నాయకులు యర్రాప్రగడ సూర్యం,ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నుండి పథకం నిధులతో చేపట్టిన ఈ సిసి రోడ్డు పనులు గ్రామంలోని పాము శంకర్రావు కల్లం నుండి మారిక ఆర్ అండ్ బి రోడ్డు వరకు 95 మీటర్ల పొడవు10 అడుగుల వెడల్పుతో సుమారు రూ.4 లక్షల రూపాయలు,అలాగే మారిక ఆర్ అండ్ బి రోడ్డు నుండి కనిశెట్టి అప్పారావు కల్లం వరకు 47 మీటర్ల పొడవుతో సుమారు రూ.2లక్షలు,అలాగే సలాది పాపమ్మ ఇంటి నుండి గూడెపు రమణమ్మ ఇంటి వరకు 95 మీటర్ల పొడవు సుమారు రూ.4లక్షల రూపాయలతో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ పనులను సంబంధిత అధికారుల పర్యవేక్షణలో సాగుతున్నాయి. ఈ మేరకు గ్రామస్తులు సుంకరి సత్యనారాయణ,అడపా శంకరరావు, గుమ్మాల అప్పన్నదొర గొర్లే శివ, మంచిన శ్రీను,కనిశెట్టి భాస్కరరావు,కోలా జగ్గారావు తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిరక్షరాస్యత నిర్మించడానికి అందరూ కృషి చేయాలి : ఎంపీడీఓ రామకృష్ణ

విశాలాంధ్ర-బాడంగి: నిరక్షరాస్యత నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉందని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శిక్షణ టీచర్ వారికి కేటాయించిన నిరక్షరాశులను అక్షరాసులు మార్చి ప్రయత్నం పూర్తిస్థాయిలో నిర్వహించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశం కూడా అదేనని అన్నారు. కార్యక్రమానికి స్వచ్ఛంద శిక్షణ టీచర్స్ హాజరవడం జరిగింది. వీటితోపాటు మండల అధికారులు అయినటువంటి మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్, రాజేశ్వరి,ఐసిడిఎస్ సూపర్వైజర్స్ మణి ఈ కార్యక్రమం నిర్వహాన్ని పర్యవేక్షించడానికి విచ్చేసినటువంటి జయరాం, అలాగే ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నటువంటి ఏపీఎం సీసీలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రాథమిక ఉద్దేశం అక్షరాస్య శాతాన్ని పెంచటం ముఖ్యమంత్రివర్యులు జిల్లా కలెక్టర్ యొక్క ఆదేశాలను సంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్తి అంశాలను వివరించడం కొరకు టీచర్ రవి పాల్గొని శిక్షకులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది ఇందులో ప్రధానంగా అక్షరాస్యత పెంచడం కాకుండా డిజిటల్ లిటరసీ, ఎకనామిక్ లెటర్ససి వంటి అంశాల పైన అలాగే ఫైనాన్షియల్ లెటర్స్ పైన కూర్పో అవగాహనను ఏర్పాటు జరిగింది .ప్రతి ఒలంపిక్ టీచర్ కి పదిమంది చొప్పున ఎన్నై చేస్తూ వారంలో సోమవారం నుండి శనివారం వరకు వచ్చి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్న వారి యొక్క సమయానుకూలంగా తరగతులు నిర్వహించాలని కోరారు.. ప్రతి వ్యక్తి కచ్చితంగా అక్షర జ్ఞానాన్ని కలిగి ఉండడం వల్ల వారు జీవితంలో కలిగేటటువంటి ఉపయోగాలను వివరించడం జరిగింది.

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బొండపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం విజయనగరం అశోక్ బంగ్లాలో అశోక్ గజపతిరాజు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విజయనగరం ఎమ్మెల్యే అత్యధి గజపతిరాజు లతో కలసి బొండపల్లి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ కృష్ణ నంబూరి రాజేష్(బుజ్జి) కని మెరక క్లస్టర్ ఇంచార్జ్ బొద్దు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని రక్తదాన శిబిరం అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గజపతినగరంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర -గజపతినగరం: మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కెఏ నాయుడు పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా విలువలు పెంచడంతో పాటు యువత భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా నారా లోకేష్ ముందడుగు వేస్తున్నారని అన్నారు. ఆయన ఇచ్చిన భరోసా తోనే అనేక పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని ఉత్తరాంధ్రకు వెలుగు తీసుకొచ్చి అన్ని విధాల ఆదుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పార్లమెంట్ అధికా ర ప్రతినిధి బండారు బాలాజీ తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు మాజీ సిహెచ్ సి చైర్మన్ మిత్తి రెడ్డి వెంకట్ రమణ యూనిట్ ఇంచార్జ్ రాము నాయుడు పార్టీ నాయకులు ఎడ్ల గోపి ఆదినారాయణ సత్యనారాయణ స్వామి నాయుడు రమణమూర్తి రాము తదితరులు పాల్గొన్నారు.

రామయ్యపాలెంలో విద్యార్థులకు స్వీట్లు, వృద్ధులకు పళ్ల పంపిణీ

విశాలాంధ్ర -జామి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఐటీశాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మధిన వేడుకలను రాష్ట్ర కొప్పలవెలమ కార్పోరేషన్ డైరక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో మండలం లోని రామయ్యపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్‌లను పంచి పెట్టారు. అలాగే మాకిరెడ్డి శ్రీలక్ష్మి ఇంటి వద్ద లోకేష్ జన్మధిన కేక్‌ను కట్ చేసి కేక్‌ను ప్రజలకు పంచిపెట్టారు. వీటితోపాటు గ్రామంలోని వృద్ధులకు వివిద రకాల పళ్ళును పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు లోకేష్ చేస్తున్న కృషి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా మారిందన్నారు. ఆయన మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ

విశాలాంధ్ర -రాజాం: మాజీ మంత్రి టీడీపీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సూచనల మేరకు రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోండ్రు జగదీష్ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా రాజాం నటరాజ్ కళ్యాణ మండపం వద్ద భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి కేక్ కట్ చేసారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గం కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు.రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.అలాగే రాజాం పరిధిలో గల కొండంపేట వద్ద అనాథ వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాజాం చెవిటి మూగ పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలను అందజేశారు.అనంతరం రాజాం 'అన్నా క్యాంటీన్' లో కేక్ కట్ చేసి పేదలకు భోజనం స్వీట్లు పంపిణీ చేసి మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోండ్రు జగదీష్ మాట్లాడుతూ ఒక కోటి52 వేలకు పైగా తెదేపా సభ్యత్వాలు నమోదు చేయించి,టీడీపీని ముందువరుసలో నిలిపిన ఘనత మంత్రి లోకేష్ కు దక్కిందన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఎన్నికల ముందు 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టి,ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పూర్తి చేసిన ఘనత ఆయనదేనన్నారు. 2014 మహానాడులో "పార్టీ కార్యకర్తలే నా కుటుంబం" అని మాటిచ్చిన లోకేష్, దేశంలో ఎక్కడాలేని విధంగా కార్యకర్తలందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారన్నారు. ఇన్సూరెన్స్ పరిహారాన్ని రెండు లక్షల నుంచి ఐదు లక్షల వరకు పెంచి, కార్యకర్తల కోసం అంకితభావంతో పనిచేశారన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గం కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పాలవలసలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-గుర్ల: మండలం పాలవలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్తల ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన కృషి ఫలతంగా రాష్ట్ర అభివృద్ధి కళ్ళముంద కదలాడుతుందని కొనియాడుతూ, లోకేష్ నాయకత్వంలో నీ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి విషయంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉంటుందని, భవిష్యత్తు ఆంధ్ర ప్రదేశ్ లోకేష్ గారేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చందక సూర్యనారాయణ, పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు గేదెల అప్పలనాయుడు, వల్లూరు బంగారు నాయుడు,వల్లూరు భాస్కరరావు, సుంకరి ఉపేంద్ర, కోట లక్ష్మణ్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

రెండు లీటర్ల నాటు సారా తో మహిళ అరెస్టు

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలంలోని కొయ్య కొండవలస గ్రామం లో నాటు సారా తయారీ అమ్మకాలు చేస్తున్నారని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎక్సైజ్ శాఖ సీఐ పామోటి చిన్నమనాయుడు సిబ్బందితో దాడులు చేయగా రెండు లీటర్ల నాటు సారాయి తో ఒక మహిళ ను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుండి రెండు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ శాఖ సీఐ పామోటి చిన్నమనాయుడు విలేకరులకు తెలిపారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చండి

విశాలాంధ్ర-భోగాపురం: మహిళా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చినప్పుడే ఆ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడంతో పాటు దేశాభివృద్ధి చెందుతుందని ఇంచార్జి ఎంపిడిఒ కె. గ్రాయత్రి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమంపై డ్వాక్రా మహిళలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో గ్రామాల్లో ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వంద శాతం అక్షరాస్యత సాధించేందుకు కృషి చేస్తుందన్నారు. 15 సంవత్సరములు పై బడి చదవడం, వ్రాయడం రాని వారికీ సాయంత్రం 5 గంటలకు వాలంటీర్ ఉపాధ్యాయుడు శిక్షకులుకు రెండు గంటలు శిక్షణ ఇస్తారని తెలిపారు. అలాగే శిక్షణ కర దీపికలు కూడా ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్య క్రమము లొ ఎం పి ఏ.పి.ఎం. జగదీశ్వరరావు, ఎం.ఎల్ ఒ ఆళ్ల. వైకుంఠరావు వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు.

1694 టిసిజిఎస్ వేరుశనగ రకం వల్ల ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన్ కేంద్రం రస్తా కుంటుబాయి వారు గురువారం నాడు సోమలింగాపురం గ్రామంలో వేరుశనగ పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. వేరుశనగరకం టిసి జిఎస్ 1694 అనే వేరుశనగ రకంలో క్షేత్ర దినోత్సవం జరిపారు. ఈ వేరుశనగ రకం అధిక నూనె శాతం మరియు అధిక దిగుబడులును ఇస్తుంది అని తెలిపారు. సుమారు ఎకరానికి 14 నుంచి 15 క్వింటాలు దిగుబడిని ఇస్తుంది. అలాగే గింజలు కూడా ఒకే పరిమాణంలో ఉన్నాయని రైతులు తెలిపారు. అలానే పురుగు మరియు తెగుల ఉధృతి కూడా చాలా తక్కువగా ఉందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె వి కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్ ధ్రువ, సస్య పోషణ శాస్త్రవేత్త డాక్టర్ స్రవంతి, డాక్టర్ అనంత విహారి విస్తరణ విభాగం శాస్త్రవేత్త , అనిల్ యంగ్ ప్రొఫెషనల్ మరియు రైతులు పాల్గొన్నారు.

"ఉల్లాస్" వాలంటీర్లకు శిక్షణ

విశాలాంధ్ర-మెరకముడిదాం : వెలుగు ఆఫీసులో గురువారం నాడు ఎంపీడీవో అధ్యక్షతన "ఉల్లాస్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరక్షరాస్యతను నిర్మూలించందుకే "ఉల్లాస్" కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం. మెరక ముడిదాం మండలంలో గ్రామీణ ప్రాంతంలో 35 సంవత్సరాల పైబడిన స్వయం సహాయక సంఘాల సభ్యులు నిరక్షరాస్యతులుగా ఉన్న స్త్రీలకు గాను 1840 మందికి 1:10 నిష్పత్తిలో 232 స్వేచ్ఛ వాలంటీర్లు ద్వారా 100 గంటల్లో అనగా మార్చి నెల వరకు నిరక్షరాస్యతులుగా ఉన్నా స్త్రీలను అక్షరాస్యతులుగా తీర్చిదిద్దడమే "ఉల్లాస్ "ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు .ఈ సందర్భంగా ఏ పి యం వై.ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రజల జీవన పరిస్థితులు మారిన నేపథ్యంలో ప్రతి అంశంలో సాంకేతిక,డిజిటల్ విధానం, నగదు రహిత లావాదేవీలు. ముఖ్యంగా మహిళలు పొదుపు సంఘం ల్లో ఉండేలా చూడడం. బ్యాంక్ ఖాతాలు ఉన్నవారికి నిర్వహించడం వచ్చేలా అన్ని విషయాలను తెలియజేయడమే ఉల్లాస్ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. అందుకే ప్రత్యామ్నాయంగా గ్రామీణ ప్రాంతాల్లో వయోజన విద్యా కేంద్రాలను ప్రారంభించేందుకుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు, ఏవో, ధనలక్ష్మి, సీసీలు వివోఏ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు

విశాలాంధ్ర-వేపాడ : డ్వాక్రా మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉండినిరక్షరాస్యులైనమహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల ని సదుద్దేశంతో వయోజన విద్యాశాఖ నిర్వహిస్తున్న అక్షర వెలుగు(ఉల్లాస్) సదుద్దేశమని మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో వయోజన విద్యాశాఖ నిర్వహిస్తున్న అక్షర వెలుగు (ఉల్లాస్) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వాలంటరీ టీచర్ పదిమంది మహిళలను,ఒక సచివాలయం పరిధిలో 60 మంది మహిళలును అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సేనాపతి అప్పారావు, మండల విద్యాశాఖ అధికారి పి బాల భాస్కరరావు,ఈఓపిఆర్డి ఎస్. మహేష్,ఏపిఎం సూర్యనారాయణ,వెలుగు వివోఏలు సిబ్బంది పాల్గొన్నారు.

బాలలపై జరిగే దాడులను ప్రభుత్వాలు అరికట్టాలి

జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరం కన్వీనర్ చిట్టిబాబు

విశాలాంధ్ర-రామభద్రపురం: బాలలపై జరిగే దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి అరికట్టాలని జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరం కన్వీనర్ పి చిట్టిబాబు అన్నారు. గురువారము మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల కావస్తున్నప్పటికీ దేశంలో, రాష్ట్రంలో బాల బాలికల పైన ఏదో ఒక చోట ప్రతిరోజు అత్యాచారాలు హత్యలు జరగడం చాలా బాధాకరమని అన్నారు. హత్యలు హత్యాచారాలు, అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని అన్నారు. ఇప్పటివరకు దేశంలో 1,64,000 పైగా కేసులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. మన రాష్ట్రంలో 34 వేలకు పైగా కేసులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఈ కేసులన్నీ త్వరగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వాలు చొరవ తీసుకొని అంగన్వాడీల ద్వారా బాలలపై జరిగే దాడుల మీద గ్రామాలలో ఉన్న అంగన్వాడీల ద్వారా అవగాహన ఎక్కువగా కల్పించాలని అన్నారు. బాలలకు మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 24న శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా కేంద్ర రాష్ట్రాల తక్షణమే స్పందించి చిన్నారులపై జరిగే అగైత్యాలను అరికట్టాలని కోరారు. రామభద్రపురం మండలంలో రెండు కేసులలో తొందరగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించడం చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ జిల్లా చైర్మన్ భవిరెడ్డి శంకరరావు పాల్గొన్నారు.

ఉల్లాస్ ట్రైనింగ్ ప్రోగ్రాం పై అవగాహన

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం కొటారువల్లి కూడలి సమీపంలో కళ్యాణ మండపంలో ఉల్లాస్ ట్రైనింగ్ ప్రోగ్రాం గురువారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రమణమూర్తి పాల్గొన్నారు. ఎంపిడివో రామమూర్తి మాట్లాడుతూ నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని నిరక్షరాశులకు సంతకాలు నేర్పించడం మరియు చదవడం రాయడం అక్షరాలను గుర్తుపట్టేటట్లు వాలంటీర్స్ నేర్పించాలి అన్నారు ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్ రామకృష్ణ వెలుగు ఎపిఎం సులోచన దేవి ఈ కార్యక్రమములో పాల్గొన్నారు వీరు వీటీలకు మెటీరియల్ పంపిణీ చేశారు గ్రామంలో పదిమంది నిరక్షరాస్యలకు ఒక వాలంటీర్ ట్రైనర్ ను గుర్తించి శిక్షణ ఇవ్వడం జరిగినది. అన్నారు.

రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు

విజయనగరం రూరల్ సిఐ లక్ష్మణరావు

విశాలాంధ్ర-గంట్యాడ: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు గంట్యాడ స్టేషన్ పరిధిలో బొడారా రహదారిపై రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు చర్యలు చేపడుతున్నామని విజయనగరం రూరల్ సీఐ బి లక్ష్మణరావు తెలిపారు. బొడార రహదారిపై రోడ్డు ఇరువైపులా మొక్కలు పెరుగుదల ప్రధాన కారణంగా మారుతున్నాయి అన్నారు రామవరం ఓవర్ బ్రిడ్జి నుండి కామాక్షి నగర్ వరకు రహదారి ఇరువైపుల గల మొక్కలను తుప్పలను తొలగించి వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. సీఐ బి లక్ష్మణరావు గంట్యాడ ఎస్సై సాయి కృష్ణ మరియు సిబ్బంది మొక్కల తొలగింపు ప్రక్రియను పర్యవేక్షించారు.

ఆక్రమాలకు కాదేది అనర్హం.....

- అధికార పార్టీ నాయకులు అక్రమాలలో చలించని అధికారులు.....
- అధికారం ఉండగానే చక్కబెట్టుకోవాలని నానుడిలో టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-చీపురుపల్లి: అక్రమార్కుల దౌర్జన్యాలకు దురాగతాలకు దురాక్రమణలకు కాదేది అనర్హము అన్న నానుడితో ప్రభుత్వ స్థలాలను యదేచ్ఛగా ఆక్రమించుకొని సొమ్ము చేసుకుంటున్న వైనం చీపురుపల్లి నియోజకవర్గంలో జరుగుతోంది. అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్నప్పటికీ అటువైపు అధికారులు కన్నెత్తి చూడక పోవడం శోచనీయం. చీపురుపల్లి శాసనసభ్యుడు మాజీ మంత్రి తెలుగుదేశం పొలిటీ బ్యూరో సభ్యుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కిమిడి కళా వెంకట్రావు ప్రాతినిధ్యం వహిస్తున్న చీపురుపల్లి నియోజకవర్గం చీపురుపల్లి మండలం పత్తి కాయవలస గ్రామంలో తెలుగు తమ్ముళ్లు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి షాపులు నిర్మాణాన్ని చేపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చీపురుపల్లి లావేరు రహదారికి ఆనుకొని ఉన్న పత్తికాయవలస గ్రామ సమీపమున గల ఆర్అండ్‌బి స్థలమును కిమిడి అనుచరులు ఆక్రమించుకొని సుమారు 10 షాపులను నిర్మించుకొని సదరు షాపులను వేరొకరికి ఒక్కొక్క షాపు సుమారు రెండు లక్షలు చొప్పున విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు పత్తి కాయవలసి గ్రామ మాజీ సర్పంచ్ తెలుగు తమ్ముళ్ల దురాగతం, దౌర్జన్యం, దురాక్రమణలపై తాసిల్దార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ అండ్ బి అధికారులు జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదులు చేసినట్లు ఎల్లయ్య తెలిపారు. గ్రామ సర్పంచ్ పట్టా ఎల్లయ్య ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులలో చలనం లేకపోవడం అధికారుల వైఖరి పట్ల పలువురు వాళ్ళ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల దీవం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవడం సామెతను ఆసరాగా చేసుకుని ఎవరికి దొరికింది వారు దోచుకునే విధానాన్ని అవలంబిస్తున్నట్లు పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నరకముడిద మండలం బైరిపురం గ్రామంలో అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కిమిడి కళా వెంకట్రావు అండదండలతో ప్రభుత్వ అనుమతులు లేకుండా రెవెన్యూ విభాగం స్థలాన్ని అప్పుజెప్పకుండా కిరాయితీ భూములు దౌర్జన్యంగా రోడ్లు వేసి ప్రభుత్వ ప్రజా ఖజానాకు చిల్లువాటిల్లే విధంగా రాజకీయ నాయకులు అట అధికారుల తీరు తేటతెలమవుతున్నది. ఏరా ఇది భూములు రోడ్లు వేస్తున్నారు అని బాధితుడు కిమిడి పిపి కి ఫిర్యాదు చేసినప్పటికీ నాయకులు చేసిన చర్యలకు దండుగా ఉంటామే తప్ప బాధితులు కార్యకర్తలు అయినప్పటికీ నాయకులే ప్రధానమని ఆయన స్పష్టం చేసినట్లు విశ్వసిని సమాచారం. జిరాయితీపములో రోడ్లు నిర్మాణం పై పంచాయతీరాజ్ ఏఈ డిఈ జిల్లా సర్వేయర్, తహసీల్దారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫిర్యాదులను సైతం పక్కనపెట్టి పంచాయితీ అధికారులు రోడ్ల నిర్మించాలని బాధితులు రోదన అరణ్య రోదనగానే మిగిలింది. చీపురుపల్లి నియోజకవర్గంలో అధికారులు తీరు ఇదే విధంగా కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాలు సైతం తెలుగు తమ్ముళ్ల ఆక్రమించుకునే దిశగా పావులు కదుపుతారా అనడంలో సందేహం లేదని పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

- 952 మంది స్వచ్ఛంధంగా రక్తదానం
- డెఫ్ అండ్ డంబ్ పాఠశాల ఏడాది దత్తతకై విరాళాల సమర్పణ

విశాలాంధ్ర విజయనగరం ఫోర్ట్ : రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఆధ్వర్యంలో శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెలలో నారా లోకేష్ పేరు మీద ప్రత్యేక పూజలు, అర్చన నిర్వహించారు. పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన 41 కేజీల భారీ కేక్ ను డెఫ్ అండ్ డంబ్ పాఠశాల విద్యార్థులతో కట్ చేయించారు. తరువాత పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ఏర్పాటు చేసిన "మెగా రక్తదాన శిబిరం" ను పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, ఆమె సోదరి విద్యావతి దేవి గజపతి రాజు మరియు జిల్లాలో గల అన్ని నియోజకవర్గాల నుండి వచ్చినవారు రాజాం, నెల్లిమర్ల నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలలో కలిపి మొత్తం జిల్లా వ్యాప్తంగా 952 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థులు మరియు యువత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. అదేవిధంగా విజయనగరం పట్టణం పేర్లవారి వీధిలో డెఫ్ అండ్ డంబ్ పాఠశాల విద్యార్థులను ఒక సంవత్సరం పాటు దత్తత తీసుకోను నిమిత్తం రూ. 1,68,000/- లను ఈ క్రింది తెలిపిన నాయకులు విరాళాలు ఇవ్వడం జరిగింది. పూసపాటి అశోక్ గజపతి రాజు, రూ.12,000/- కొండపల్లి శ్రీనివాస్ , రూ.6 వేలు, వీరితో పాటు కలిశెట్టి అప్పలనాయుడు, పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, బేబీ నాయన, తెంటు లక్ష్మునాయుడు, ఐ.వి.పి. రాజు, ప్రసాదుల రామకృష్ణ , మహంతి చిన్నంనాయుడు, కరణం శివరామకృష్ణ, బొద్దుల నర్సింగరావు, పూసపాటి రాజేష్ బాబు, సువ్వారి అనురాధ బేగం, పిల్లా విజయ్ కుమార్, కంది మురళీనాయుడు, గంటా పోలినాయుడు, కర్రోతు నర్సింగరావు, కర్రోతు రాధా మణి, అవనాపు విజయ్ , కొండపల్లి భాస్కరరావు, కనుమూరి సంపత్ గురురాజ్ వర్మ, కనుమూరి సుజిత్ నింకుజ్ వర్మ, ఎం.ఎల్. ఎన్. రాజు, రాయపాటి సంతోష్ వర్మ (బాబీ), గుల్లిపల్లి మురళి, (సర్పంచ్, వెంగాపురం), కెల్ల శ్రీనివాసరావు, పెండ్యాల జగదీష్ కుమార్, పిసిని జగన్నాధం, మాజీ సర్పంచ్ - కోస్ట లు కలిసి చెరో 6వేల రూపాయలను సంక్షేమ నిధికి విరాళాలు గా ఇచ్చారు. విజయనగరం పట్టణం లో గల మూడు అన్న క్యాంటీన్ లలో మధ్యాహ్నం భోజనం కోసం పార్టీ నాయకులు విజ్జపు ప్రసాద్ , అవనాపు విజయ్ , చిగురుపాటి కుటుంబరావు విరాళం ఇవ్వడం జరిగింది. పార్టీ నాయకులు శ్రీ పేరి రామయ్యపంతులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధికి రూ.10,000/- ల విరాళమును శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు , శాసనసభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు , బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు , జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి. రాజు రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు మహంతి చిన్నంనాయుడు కరణం శివరామకృష్ణ , అల్లాడ భాస్కరరావు, చింతల రామకృష్ణ మరియు విజయనగరం జిల్లాలో గల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నారా లోకేష్ ఘనంగా పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-గుర్ల: చీపురుపల్లి నియోజకవర్గంలో యువనాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను, నిరుపేద కుటుంబాలకు చీరలు పంపిణీ చేశారు గుర్ల మండల టీడీపి కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకలకు గౌరవ శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి యువనేత నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు.తెలియజేశారు.అనంతరం స్థానిక టీడీపి కూటమి నాయకుల చేతుల మీదిగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు సి.హెచ్ మహేశ్వర్ రావు,కిల్లారి సూర్యనారాయణ, పిల్ల అప్పలనాయుడు, గొర్లె, రామునాయుడు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర దెంకాడ: ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా గురువారం ఉదయం 10గంటలకు డెంకాడ మండలం వినతాడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో భారీకేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు , డెంకాడ మండలం మాజీ జడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ డెంకాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు , విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు , మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కాగితాల సత్యనారాయణ రెడ్డి , యాదవ సాధికార సమితి కన్వీనర్ కొర్నాన అదిబాబు మండల సెక్రటరీ కొయనేని రమణ ఉపాధ్యక్షులు పడాల చిన్నారావు , తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో నిరక్షరాస్యులు ఉండకూడదు

శిక్షణా తరగతుల్లో ఎంపిడిఓ, శిక్షకులు

విశాలాంధ్ర-వంగర : రానున్న మార్చి 15 కల్లా గ్రామాల్లో వయోజనులలను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని శిక్షణా తరగతులకార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌హెచ్ జీ గ్రూపు సభ్యులకు శిక్షకులుసూచించారు. నిరక్షరాస్యుల నుఅక్షరాస్యులుగా తీర్చిదిద్దేటట్లుచూడాలని ఎంపిడిఓ,త్రినాథరావు,కెల్ల రామా రావు,ఏపి ఎం టి.మంగమ్మ,టి ఓటి ప్రసాద రావులుఒక రోజు శిక్షణా తరగతులు ఎస్ హెచ్ జీ గ్రూపు సభ్యులకు నిర్వ హించారు. గురువారం నాడు వంగర మండల పరిషత్ సమావేశ మందిరంలో వీటిని చేపట్టారు. ఉల్లాస్ అభ్యాసకులు 15 ఏళ్లు దాటిన వయోజనులకుజి ఏవిధంగా అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలన్న దానిపై ఈ ప్రత్యేక శిక్షణా తరగతులు జరిపించారు. ఇక్కడ శిక్షన తీసుకున్న అభ్యాసకులు ప్రతిరోజు రెండు గంటలు ఆయా గ్రామాల్లో ఒక్కొక్కరు పదిమందికి నిరక్షరాశులకు అక్షరాసులుగా తీర్చిదిద్దాలని వీరు పేర్కొన్నారు.గ్రామాల్లో 15 సంవత్సరాల దాటిన నిరక్షరా శ్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని ఎస్ హెచ్ జీ మండలంలో గల ఎంపిక చేసిన 12 గ్రూపులకు సంబంధించి 131 మంది మహిళలకు వారు వివరించారు.గ్రామాల్లో ఎస్ హెచ్ జీ గ్రూపుల్లో నిరక్షరాస్యులు,ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న వంట కార్మికులు,ఆయాలు, హెల్పర్లు,నైట్ వాచ్ మెన్లు, అంగన్వాడీ హెల్పర్లు,గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని వివరించారు. ఆయా గ్రామాల్లో ప్రతీ రోజు అంగన్వాడీ సెంటర్లో గానీ కమ్యూనిటీ హాల్ లో గాని వీరిని కూర్చుని పెట్టి 2 గంటలు నిర్వహించాలన్నారు.ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమంలో నిరక్ష రాస్యులు గానమోదుకాబడిన వయోజను లకు ప్రాథమిక అక్ష రాస్యత,సంఖ్య లపై అవగాహన ను,అభ్యాస వాచకాల ద్వారా బోధనతో పాటుగా ఆర్థిక అ ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ పథకం లక్ష్యాలన్నారు. వృత్తి నైపుణ్య అభివృద్ధి, ప్రాథమిక విద్య, సమానత్వాన్ని అందించటంతో పాటు సంపూర్ణ వయోజన విద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించడం ఉల్లాస్ పథకం లక్ష్యాలని వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఎంపీడీవో అధ్యక్షతన సంబంధిత మండల శాఖల అధికారులతో మండల స్థాయి కమిటీల ను ఏర్పాటు చేశారు. మార్చి 15 నాటికి గ్రామాల్లో నిరక్షరాశ్యులు ఉండకూడదని ఈ కార్యక్రమం లో మహిళలకు వారు వివరిం చారు.

ఫిబ్రవరి 2న డెల్టా రాష్ట్రస్థాయి పరీక్ష

విశాలాంధ్ర-బొబ్బిలి : ఈ ఏడాది రాష్ట్ర ఆంగ్లభాషోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆంగ్ల భాష సామర్థ్య ప్రతిభ పాటవ పోటీపరీక్షల మాదిరి ప్రశ్నాపత్రాలను బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కే. మోహన్ రావు బొబ్బిలి మండల వనరుల కేంద్రంలో లక్ష్మీవారం సాయంత్రం మండల విద్యాశాఖ అధికారులు చల్ల లక్ష్మణ రావు, గొట్టా పు వాసు తో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెల్టా ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ పాఠ్యాంశాలపై పోటీ పరీక్షలు నిరంతరం గా నిర్వహించడం గొప్ప విశేషం అన్నారు. జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పదో తరగతి విద్యార్థులను ఈ పోటీ పరీక్షకు సంసిద్ధులు చేయాలని కోరారు. డెల్టా అధ్యక్షుడు యం. విజయ మోహన్ రావు మాట్లాడుతూ ఈ పోటీ పరీక్షల ను వచ్చే ఫిబ్రవరి 2 ఆదివారం నాడు రాజా కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపుగా 250 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. బొబ్బిలి నియోజక వర్గ శాసనసభ్యులు ఆర్ వి ఎస్ కే కే రంగారావు గారి సహకారంతో గత 14 ఏళ్లుగా ఈ పరీక్షలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ 15వ రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంగ్లీష్ టీచర్లు హాజరు అవుతున్నారని తెలిపారు.

కుమ్మపల్లిలో పశు ఆరోగ్య శిబిరం

పశు వైద్యాధికారి అనిల్‌కుమార్

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో పశువులకు ఆరోగ్య శిబిరం నిర్వహించి వైద్యం చేయడం జరిగిందని పశువైద్యాధికారి ఎం అనిల్ కుమార్ తెలిపారు.ఈ మేరకు గురువారం కుమ్మపల్లి గ్రామ రైతులకు చెందిన 56ఆవులకు,25 గేదెలకు చూడి తనిఖీలు చేయడం జరిగిందన్నారు.అలాగే 2350 గొర్రెలు మేకలు కలిపి డివార్మింగ్ మాత్రలు,నట్టల నివారణ మందులు పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దెక్క దేముడి నాయుడు, రైతులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ..

బ్యాట్మెంటన్ టోర్నమెంట్. ప్రారంభించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పట్టణ కేంద్రంలోని స్థానిక పుణ్యగిరి రోడ్డు లో పంచాయతి రాజ్ శాఖ కార్యాలయ ఆవరణ లో ఉన్న బాడ్మెంటన్ కోర్ట్ లో రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న బ్యాట్మెంటన్ టోర్నమెంట్ను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందికి ఈ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సండి సోమేశ్వరరావు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటర్లు తమ హక్కులు, విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-శృంగవరపుకోట :.ఓటర్లు తమ హక్కులు, విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకులు దొడ్డి సూర్యారావు తెలిపారు. జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని గురువారం పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఓటరు అక్షరాస్యత వేదిక తయారుచేసిన ఓటరు హక్కులు విధులు బాధ్యతలు తెలియజేసే కరపత్రాన్ని తహసీల్దార్ మరియు సహాయ ఓటర్ల ఎన్నికల అధికారి ఎం అరుణ్ కుమారి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రజాస్వామ్యం కలిగిన దేశం భారతదేశం అని ప్రజాస్వామ్యానికి ఓటు పునాది వంటిదని ఓటరికి తమ హక్కులు విధులు బాధ్యతలు తెలియజేసే స్వచ్ఛంద సంస్థ ఓటరు అక్షరాస్యత వేదిక అని ఈ వేదిక అని కొనియాడారు. వేదిక వ్యవస్థాపకులు డి సూర్యరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు పునాది అయితే ఎన్నికలు ఆక్సిజన్ వంటివని రాజకీయ పార్టీలు దిక్సూచి లాంటివని మహాత్మా గాంధీ ఈ దేశానికి స్వాతంత్రం అందిస్తే అంబేద్కర్ ఈ దేశానికి మంచి రాజ్యాంగాన్ని అందించి దేశంలో పుట్టిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి కుల మత ప్రాంత వర్ణ వర్గ పేద ధనిక తేడా లేకుండా ప్రజల ప్రాణమానాలకు ఎలాగైతే విలువ కట్టలేము అలాగే విలువ కట్టలేని వజ్రాయుధం లాంటి ఓటు హక్కును రాజ్యాంగం ద్వారా కల్పించారని అన్నారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎన్నికల ఉపతాహసిల్దారు పి సునీత, రిటైర్డ్ తహసిల్దారు వేదిక ప్రతినిధి వి సన్యాసప్పుడు, ఎల్ సాంబమూర్తి, ఆర్ సూర్యదేముడు, వెంకటేశ్వర్లు, డి ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.